విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 20 జూన్ 2025   8 పేజీలు

హామీల అమలులో పాలకులు విఫలం

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘోరంగా విఫలం చెందారని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య విమర్శించారు. సీపీఐ జంగారెడ్డిగూడెం మండల 11వ మహాసభ గురువారం జరిగింది. పట్టణంలో పార్టీ కార్యకర్తలు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాసభ ప్రాంగణంలో సీపీఐ పతాకాన్ని సీనియర్ కార్యకర్త చిలపరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించారు. మహాసభకు అధ్యక్షవర్గంగా కుంచే వసంతరావు, నిట్టా స్వర్ణ కుమారి వ్యవహరించారు. గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు దేశం, రాష్ట్రం, జిల్లా, మండలంలో మరణించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సీపీఐ మండల కార్యదర్శి జేవీ రమణరాజు సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టగా మహాసభ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపింది. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. 2014 నుండి మోదీ ప్రభుత్వం రైతులకు, నిరుద్యోగ యువతకు, దేశ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని సుమారు రూ.70 లక్షల కోట్లను భారతదేశానికి తీసుకొచ్చి ఒక్కొక్క ఎకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా వేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి రాక ముందు చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి సూపర్ సిక్స్ అమలు చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడుస్తున్నా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం ▶మిగతా 2లో..

ప్రాధాన్యతాక్రమంలో సోలార్ ప్రాజెక్టులు

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : జిల్లాలో మొదటి దశలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఉచితంగా అనువైన గృహాలలో రూఫ్ టాప్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎంపీడీవోలు, ట్రాన్స్కో అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రాధాన్యత క్రమంలో ఏజెన్సీల ద్వారా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో డిఎల్డివోలు, ఎంపీడీవోలు, ఏపీ ట్రాన్స్కో అధికారులతో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు ఎస్సీ, ఎస్టీ గృహాల సర్వే పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ▶మిగతా 2లో..

సీపీఐ ఏలూరు ఏరియా మహాసభలు జయప్రదం చేయండి

రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు: సీపీఐ ఏలూరు ఏరియా ఆరవ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గా సభ్యులు డేగా ప్రభాకర్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా 6వ మహాసభల సందర్భంగా గోడ పత్రికను ఆర్.ఆర్.పేట, సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్లో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించి 2025 డిసెంబర్ 26 నాటికి 99 వసంతాలు పూర్తిచేసుకుని శత వసంతాలలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఈ వంద సంవత్సరాల కాలంలో సీపీఐ చేసిన పోరాటాలు, ఉద్యమాలు ప్రజల పక్షాన నిలబడే వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ▶మిగతా 2లో..

పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి

కార్మిక సంఘాల డిమాండ్

విశాలాంధ్ర - కాకినాడ : పని గంటలు పెంపుదలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కాకినాడలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్టీయూసీ, ఐఎఫ్టియు, ఏఐసిసిటియూ, ఏఐఎఫ్టియు ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 10 గంటలు పని పెంచుట తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. మహిళలను రాత్రిపూట పని చేయించే విధానం మానుకోవాలని, కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలని, మోడీ నిరంకుశ మొండి వైఖరి నశించాలని వారన్నారు. దేశవ్యాప్త స్థానంలో కుబేరులుగా ఉన్న అదాని, అంబానీలకు కార్పొరేట్ వ్యక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా వ్యవహరించేందుకే, వారికి లబ్ధి చేకూర్చేందుకు 10 పని గంటల పెంపు మోడీ కుట్రని అన్నారు. యావత్ కార్మిక రంగాన్ని వారి రక్త మాంసాలతో కూడిన శ్రమను దోచి పెట్టేందుకే మోడీ తన సొంత లాభార్జనకు 10 పనిగంటలు పెంచుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో ఇప్పటికే మహిళలకు రక్షణ కరువైందని, మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా వారికి రక్షణ కరువైందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలోనే విశాఖ స్టీల్ ప్లాంట్లో 5400 మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను తొలగించారని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను రిటైర్మెంట్ పేరుతో పనులు నిలుపుదల చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయకుండా కార్మికులను ఇంటికి పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పని గంటల పెంపు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా అమలు చేయకపోయినా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యుత్సాహంతో క్యాబినెట్లో పని గంటలు పెంపు పై మొండివైఖరి ప్రదర్శిస్తూ ముందుకు వెళుతుందని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరి విడనాడాలని, లేకుంటే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూలన అందరి బాధ్యత

- సారా తయారీని విడిచిపెట్టినవారికి ప్రత్యేక ఉపాధి
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జెడ్పి చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు: నాటుసారా తయారీని విడిచిపెట్టిన తయారీదారులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నాటుసారా నిర్మూలనకై ప్రత్యామ్నాయ ఉపాధి కార్యక్రమం కింద డిఆర్డిఏ ద్వారా అర్హులైన 40 మంది లబ్దిదారులకు ▶మిగతా 4లో..

కల్వర్టు నిర్మాణం చేయకపోతే పొలాలు ముంపు

విశాలాంధ్ర - సీతానగరం: కల్వర్టుకు నిర్మాణం చేయకపోతే తమ పొలాలు ముంపుపాలవుతాయని రైతులు నిరసన తెలిపారు. మండలంలో చినకొండేపూడి నుండి చీపురుపల్లి, నాగంపల్లి గ్రామాలకు చేరుకొనే రహదారి బంగళా వద్ద ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరి కల్వర్టు కింద ఉన్న తూరలు మట్టితో పూడుకుపోయాయి. ఈ పూడిక వల్ల రాబోయే వర్షాకాలం సుమారు 1000 ఎకరాల పంట భూమి ముంపునకు గురి అవుతాయని దీనిని వెంటనే పునః నిర్మాణం చేయాలని రైతులు గురువారం రోడ్డు పై ▶మిగతా 4లో..

యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో యోగా దినోత్సవాన్ని విజయ వంతం చేయాలని ఎంపీడీవో వాణి పంచాయతీ కార్యదర్శు లను ఆదేశించారు. మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా

బాధ్యతలు తీసుకున్న సుందరి, పంచాయతీరాజ్ ఏఈ జగన్నాధరావు, కార్యాలయ పరిపాలన అధికారి కళ్యాణి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. యోగాపై ప్రతి సచివాలయ పరిధిలో ఇప్పటికే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యతను అందరం కలిసి నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ ఎంపీడీవో సుందరి మాట్లాడుతూ పంచాయతీలలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరా సక్రమంగా జరగాలని, రాత్రి సమయాలలో వీధిలైట్లు వెలిగించాలని, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న తాను అన్ని పంచాయతీలలో పర్యటించి పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటానని అన్నారు. అందరం కలిసి సమిష్టిగా గ్రామాలను అభివృద్ధి చేయాలనేది తన లక్ష్యమని తెలిపారు.

డిప్యూటీ ఎంపీడీవోగా సుందరి

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల పరిషత్ డిప్యూటీ మండల పరిషత్ అధికారిగా ఎ.సుందరి బాధ్యతలు స్వీకరించారు. ఈ మండలంలో పనిచేస్తున్న

రత్నకుమార్ చింతలపూడి మండలానికి బదిలీ అయ్యారు.భీమడోలు మండలం నుంచి బదిలీపై వచ్చిన సుందరి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎంపీడీవో వాణి, మండల పరిషత్ ఇతర శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులను మర్యాదపూర్వకంగా కలిశారు.

జయప్రదం చేయండి (1వ పేజీ తరువాయి)

ఉద్యమాలు సాగించిందని కొనియాడారు. ఏలూరు నగరంలో పేదలు సొంత ఇల్లు లేకుండా అద్దె ఇళ్లల్లో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ ప్రాంతాల్లో పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని అనేక దశలలో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు.

సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ ఏలూరు ఏరియాలో ఏలూరు పార్లమెంటుకు మొట్టమొదటి ఎంపీగా సీపీఐ నాయకులు కొండ్రు సుబ్బారావు పనిచేశారని, వీరమాచినేని విమలాదేవి ఎంపీగా, అత్తులూరి సర్వేశ్వరరావు ఎమ్మెల్యేగా, రంభ వెంకటప్పయ్య మున్సిపల్ చైర్ పర్సన్ గా కమ్యూనిస్టు పార్టీ తరఫున ఏలూరు ప్రజలకు సేవలు అందించడం ద్వారా భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరులో ఘనమైన చరిత్రను కలిగి ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో సీపీఐ ఏలూరు ఏరియా ఆరవ మహాసభలు జూన్ 21,22 తేదీలలో ఏలూరు నగరంలో జరుగుతున్నాయని 21వ తేదీ శనివారం ఉదయం గం.10లకు ఆర్.ఆర్ పేటలో గల స్వార్ధి భవన్ నుండి వందలాది మంది ప్రజలతో ర్యాలీగా పవర్ పేట స్టేషన్ రోడ్డు మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకొని అక్కడ బహిరంగ సభ జరుగుతుందన్నారు. అనంతరం ప్రతినిధుల మహాసభ నిర్వహించి ఏలూరు ఏరియాలోని సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవడం ద్వారా భవిష్యత్తు ఉద్యమాలకు దిశా నిర్దేశం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్, కొంపల్లి కృష్ణమా చార్యులు, కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, మాపూరి విజయ, 16వ డివిజన్ కార్యదర్శి కొల్లూరి సుధారాణి, 29వ డివిజన్ కార్యదర్శి గొర్లె స్వాతి,1వ డివిజన్ సహాయ కార్యదర్శి వెదురుపర్తి శారద,2వ డివిజన్ కార్యదర్శి లక్కోజు జగదీశ్వరి,జిల్లా సమితి సభ్యులు భజంత్రీ శ్రీనివాసరావు, యర్రా వెంకటేశ్వర రావు,బేతా శంకర్,శాయన అఖిలేష్ కుమార్, పాల రామకృష్ణ, లక్ష్మీ,ఉప్పులూరి లక్ష్మీభవాని, అడ్డగర్ల సాకేత్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాచార పౌర సంబంధాధికారిగా సురేష్

విశాలాంధ్ర-ఏలూరు:ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జిల్లా సమాచార పౌర సంబంధాధికారి యు.సురేంద్రకు సూచించారు. ఏలూరు జిల్లా సమాచార పౌర సంబంధాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సురేంద్ర కలెక్టరేట్లో గురువారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్విని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి సురేంద్రకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని ప్రజలందరికీ తెలిసేలా,అర్హులైన ప్రతీ ఒక్క లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, తదితరులు ఉన్నారు.

సోలార్ ప్రాజెక్టులు

(1వ పేజీ తరువాయి)

ప్రాజెక్ట్ క్రింద సౌరశక్తి ద్వారా ప్రతి నెల 300 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించడానికి కేంద్రం ప్రవేశపెట్టిన పథకమన్నారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు రూఫ్ టాప్‌కు అనువైన గృహాలను ఎంపిక చేస్తూ ఉచితంగా ప్రాజెక్టులను ఏర్పాటు చేసి విద్యుత్ బిల్లులను ఆదా చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదొక అద్భుతమైన పథకమని దీని ద్వారా నిరుపేద వినియోగదారులు తాము జనరేట్ చేసే విద్యుత్తులో వినియోగం పోగా మిగిలిన విద్యుత్తుకు ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.

సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు పూర్తయిన తర్వాత మీ బ్యాంకు ఖాతాకు 30 రోజుల్లో రాయితీ నిధులు జమ అవుతాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలు మినహా మిగిలిన వారు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అయ్యే మొత్తం వ్యయం పై 90 శాతం బ్యాంకులు ఎటు వంటి పూచీకత్తు లేకుండా సిబిల్ రేటింగ్ బట్టి ఎటువంటి ప్రయాసలు లేకుండా ఒకే రోజు రుణం మంజూరు చేస్తా న్నారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకాన్ని ఉపయోగించు కుంటే ఏకంగా 25 సంవత్సరాల పాటు పైసా విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన పని లేకుండా వెసులుబాటు కలిగే అవకాశం ఉందన్నారు. ట్రాన్స్కో ఎస్ఇ ఎస్. రాజబాబు మాట్లాడుతూ ఇళ్లపై ఏర్పాటు చేసుకున్న ప్రాజెక్టుల ద్వారా వచ్చే విద్యుత్తు మించి వాడినా నెట్ మీటరింగ్ విధానంలో బిల్లును లెక్కిస్తారన్నారు. దిగువ మధ్య తరగతి, మధ్యతరగతి వర్గాల వినియోగదారుల విద్యుత్ వినియోగం 225 యూనిట్లలోపే ఉంటుందన్నారు. ఇళ్లపై 2కిలో వాట్ల సౌర ప్రాజెక్టు ఏర్పాటు చేసుకుంటే ఛార్జీల భారాన్ని తప్పించుకోవచ్చున్నారు. రెండు కిలోవాట్ల సౌరప్రాజెక్టుతో నెలకు 200 నుంచి 240 యూనిట్ల విద్యుదుత్పత్తి అవుతుందని, కరెంట్ వినియోగంకూడా ఆలోపునే ఉంటే ఛార్జీలను చెల్లించాల్సిన అవసరమే లేదన్నారు. మిగులు ఉన్నట్లయితే యూనిట్ విద్యుత్ను 2 రూపాయల 9 పైసల చొప్పున డిస్కంలే కొంటాయని, విద్యుదు త్పత్తికి మించి వినియోగిస్తే అదనపు మొత్తానికి టారిఫ్ ప్రకారం డిస్కం బిల్లు వసూలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డీవోలు విజయ కుమారి, రాజేశ్వరరావు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ట్రాన్స్కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

విఫలం

(1వ పేజీ తరువాయి)

చేసిందని కృష్ణ చైతన్య విమర్శించారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల సమీకరించి పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ ఏలూరు జిల్లా ద్వితీయ మహాసభలు జూలై 5,6,7, తేదీలలో చింతలపూడిలో జరుగనున్నాయని ఆయన తెలిపారు. జులై 5న చింతలపూడిలో వేలాది మందితో ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని, జంగారెడ్డిగూడెం మండలం నుండి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు. మహాసభలో పాల్గొన్న బీకేఎంయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ఈ ఏడాది గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా శాఖ మొదలుకొని జాతీయ స్థాయి వరకు మహాసభలు జరుగు తున్నాయని తెలిపారు. జులైలో చింతలపూడిలో జరిగే సీపీఐ ఏలూరు జిల్లా మహాసభ జయప్రదం కావడానికి పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఏపీ గిరిజన

సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య మాట్లాడుతూ సీపీఐ,వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితంగా యూపీఏ వన్ ప్రభుత్వంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని, సమాచార హక్కు చట్టాన్ని, అటవీ హక్కుల చట్టాన్ని సాధించాయని తెలిపారు. సీపీఐ సాధించిన చట్టాలను నీరుగార్చడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాడిస రాము మాట్లాడుతూ సీపీఐ జిల్లా మహాసభకు వేలేరుపాడు మండలం నుండి వెయ్యి మందిని తరలిస్తున్నామని, జంగారెడ్డిగూడెం మండలం నుండి ఎక్కువ మందిని తరలించాలని ఆయన కోరారు. సీపీఐ కొయ్యలగూడెం మండల కార్యదర్శి టి.ఆంజనేయరాజు, ద్వారకాతిరుమల మండల కార్యదర్శి గోలిమే బాలయేసు, కుక్కునూరు మండల సహాయ కార్యదర్శి కూరాకుల బాబూరావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు పి. బాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

డిగ్రీ విద్యార్థులకు పాటల పోటీ

విశాలాంధ్ర-కైకలూరు: యోగాంధ్ర ఉత్సవాలను పురస్కరించుకొని వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరులో గురువారం ఎన్ఎస్ఎస్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు పాటల పోటీలు నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్

శ్రీలత పాల్గొని యోగ ప్రాధాన్యతతో పాటు సంగీతం గొప్పతనాన్ని వివరించారు. పాట మానసిక ఆనందాన్ని కలిగిస్తుందని మానసిక ఆనందం ఉంటేనే శారీరక ఆరోగ్యం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు దేశభక్తి గేయాలు యోగ ప్రాధాన్యత గేయాలు ఆలపించారు. కళాశాల ప్రిన్సిపాల్ చక్కని దేశభక్తి గేయం పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీలత, అధ్యాపకులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ అడప కేదారి, పి.రవికుమార్, జయకృష్ణ శివ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకా తిరుమలలో మహిళా దొంగ అరెస్ట్

బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ఓ మహిళ భుజానికి ఉన్న బ్యాగులో పర్సును దొంగిలించిన కేసులో మహిళా ముద్దాయిని పోలీసులు అరెస్ట్ చేశారు. ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్లో బుధవారం ఏర్పాటు

చేసిన విలేకర్ల సమావేశంలో ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ వివరాలను వెల్లడించారు. పెరవలి మండలం దేశపాత్రునిపాలెం గ్రామానికి చెందిన బొడ్డు నాగమణి భీమడోలు బస్టాండ్లో బస్సు ఎక్కే క్రమంలో ఆమె భుజానికి ఉన్న బ్యాగ్ లోని పర్సును గుర్తు తెలియని దొంగలు దొంగిలించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత ఏడాది అక్టోబరు 26న ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసును సవాలుగా తీసుకుని భీమడోలు సీఐ విల్సన్ పర్యవేక్షణలో ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ వారి సిబ్బందితో కలిసి ఈ కేసులో మహిళా ముద్దాయి అయిన భీమవరం మండలం గొల్లవానితిప్పకి చెందిన జద్దు ముత్యావతిని బుధవారం ద్వారకాతిరుమల గరుడ బొమ్మ సెంటర్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. ఆమె దొంగిలించిన సొత్తు 15.360గ్రాముల బంగారు గొలుసు. 2740గ్రాముల బంగారు చిన్న పిల్లల చుట్టు జత, 5.820గ్రాములు బంగారు చెవి హ్యాంగిల్స్ జతను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు. ఈ ముద్దాయి గతంలో అనేక దొంగతనాలు చేసి జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్యాప్తు బృందం ఎన్. శ్రీనివాస్, ఎం. వెంకటేశ్వరరావు, సీహెచ్ లక్ష్మీనారాయణ, వి.జె.ప్రకాష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యా మిత్ర కిట్లు అందజేత

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : మోడల్ స్కూల్ విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర కిట్లను బుధవారం అందజేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి, సర్పంచ్ స్వర్ణలత, చేతుల

మీదుగా వాటిని ఇచ్చారు. కార్యక్రమంలో మట్టపర్తి రూపేష్ కుమార్, మొయ్య శివ కుమార్, బొండాడ సత్తిబాబు, పాకనాటి శేషుబాబు, మెట్టపల్లి మాణిక్యాలరావు, కోట అంజిబాబు, తేలు బాబి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ మండల సమితి మహాసభ

విశాలాంధ్ర-కామవరపుకోట: సీపీఐ కామవరపుకోట మండల 11వ మహాసభ శుక్రవారం ఉదయం గం.10లకు స్థానిక గ్రోమోర్ బిల్డింగ్ పైన గల హాల్లో జరుగుతుందని సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు హాజరవుతున్నారని తెలిపారు. సీపీఐ శ్రేణులంతా మహాసభకు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) టి నరసాపురం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు డిమాండ్ చేశారు. అల్లంచర్ల రాజు పాలెం పంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను గురువారం అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ప్రతి ఉపాధి కార్మికుడికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు రూ. 700 కనీస కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు టెంట్లు ఏర్పాటు చేసి త్రాగునీరు, మజ్జిగతో పాటు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి అన్నారు. జాబ్ కార్డు కలిగి వుండి ఉపాధి కల్పించని కూలీలకు సంవత్సరానికి 12వేలు ఉపాధి భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆర్జీయూకేటీ కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర -నూజివీడు :ఆర్జీయూకేటి పరిధిలోని నాలుగు క్యాంపస్‌లలో ఇంటిగ్రేటెడ్ బీ.టెక్ కోర్సుకు ఎంపికైన విద్యార్థుల జాబితా ఈ నెల 23వతేదీ సాయంత్రం ఐదు గంటలకు విడుదల చేయనున్నట్లు ఆర్జీయూకేటీ ప్రవేశాల కన్వీనర్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులకు జూన్ 30, జులై 1వతేదీన నూజివీడు క్యాంపస్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. ఆర్కే వ్యాలీ క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులకు జూన్ 30, జులై 1వ తేదీన కడపజిల్లాలోని ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. శ్రీకాకుళం క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులకు జులై 2, 3 తేదీల్లో, ఒంగోలు క్యాంపస్‌కు ఎంపికైన విద్యార్థులకు జులై 4,5 తేదీల్లో ఏలూరుజిల్లాలోని నూజివీడు క్యాంపస్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అడ్మిషన్ పొందిన విద్యార్థులు జులై 14వ తేదీన వారికి కేటాయించిన క్యాంపస్‌లలో రిపోర్ట్ చేయాలని ప్రవేశాల కన్వీనర్ ఆచార్య సంద్ర అమరేంద్ర కుమార్ తెలియ జేశారు.

మండలంలో రీ సర్వే పూర్తి

విశాలాంధ్ర-టి నరసాపురం: మండలంలో రీ సర్వే పూర్తి అయినట్లు తహసీల్దార్ టి.సాయిబాబా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని కృష్ణాపురం, వాకలపూడి, రామన్నపాలెం, కొల్లివారి గూడెం, గుడ్డపల్లి, అప్పలరాజుగూడెం గ్రామాల్లో రీ సర్వే పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న దాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు, అర్హులైన ప్రజలు ఇబ్బంది పడకుండా రీ సర్వే అనంతరం రీ సర్వే ఇచ్చిన జాయింట్ ఎల్ పి ఎం లను సబ్ డివిజన్ సెట్టింగ్ చేసుకొనుటకు సచివాలయం, మీ సేవలలో చెల్లించుటకు కట్టవలసిన రుసుము ఈ నెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు 550 రూపాయలకు గాను 50 రూపాయలు తగ్గించినట్లు ఆయన తెలిపారు. జాయింటు ఎల్‌పిఎం దారు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సబ్ డివిజన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

26న మండల ప్రజా పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-టి నరసాపురం: ఈ నెల 26వ తేదీన టి.నరసాపురం మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ జి. నగ రాజుకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దారబోయిన లక్ష్మీ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని కోరారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల్లో సాధించిన ప్రగతి నివేదికలతో సర్వ సభ్య సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

ప్రధాన బస్టాండ్‌లోకి రాని బస్సులు : ప్రయాణికుల ఇబ్బందులు

నిరుపయోగంగా లింగపాలెం బస్టాండ్

విశాలాంధ్ర-లింగపాలెం: మండల కేంద్రమైన లింగపాలెం బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులను ఆపకపోవడంతో ప్రయాణికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గ్రామానికి ప్రధాన బస్టాండ్‌గా ఉన్న ఈ ప్రాంతంలో బస్సులను ఆపటం లేదు. దాదాపు 27 ఏళ్ల క్రితం రూ. 8 లక్షలతో ప్రయాణికుల సౌకర్యం కోసం కొత్త విధానంతో బస్సు స్టాండ్‌ను నిర్మించారు. ప్రధాన రహదారి పక్కనే కొద్ది గజాల దూరంలో నిర్మించిన ఈ బస్టాండ్ ప్రయాణికు లకు సౌకర్యంగా లేకపోవటంతో దీన్ని నిరుపయోగంగా వదిలేశారు. లక్షలు ఖర్చు పెట్టి నిర్మించిన ఈ బస్టాండ్ ఉపయోగం లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. ప్రయాణికులు బస్టాండ్‌ను ఏమాత్రం వినియోగించుకోవడం లేదు. దీని సంగతి ఇలా ఉంచితే ప్రధాన బస్టాండ్‌గా ఉన్న ఇక్కడ బస్సులను ఆపటం లేదు. సమీపంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. ప్రతిరోజు పెద్ద సంఖ్యలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్యం కోసం రోగులు వస్తుంటారు. ఇక్కడ బస్సులు నిలపకపోవడం వల్ల వీరు పడే అవస్థలు అన్నీ,ఇన్నీ కావు. బస్సులు ఆగుతాయని ఎదురుచూసే వారికి నిరాశ ఎదురవుతున్నది. కొందరు డ్రైవర్లు ఇక్కడ బస్సు ఆపమని ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. ప్రధాన బస్టాండ్‌లో బస్సులను ఆపకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రయాణం చేసేవారికోసం బస్సులను ఆపాల్సి ఉండగా ఇక్కడ మాత్రం బస్సులను ఆపడం లేదు. గ్రామంలో మరో ప్రాంతంలో బస్సులు నిలిపిన ప్రధాన బస్టాండ్‌లో తప్పనిసరిగా బస్ స్టాప్ ఉండాలని ప్రయాణికులు మొర పెడుతున్నారు. బస్సు కోసం ఎదురుచూస్తూ ఇక్కడ ఆపకపోవడంతో దాదాపు అర కిలోమీటరు నడిచి వెళ్లాల్సిన పరిస్థితిని ప్రయాణికులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రధాన బస్టాండ్‌లో బస్సులు ఆపేలా చర్యలు తీసుకోవాలని, నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కుక్కునూరు: మండలంలో అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ పోలవరం నియోజకవర్గ కార్యదర్శి, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా నాయకులు కారం దారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్ వాడీ సిబ్బందిని ప్రజాసాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదును తొలగించాలన్నారు. సూపర్ సిక్స్, సంక్షేమ పథకాలను అంగన్వాడీలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సిబ్బందికి ప్రతి నెల 5వ తేదీలోపు జీతాలు చెల్లించేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కేంద్రాల్లో పిల్లల మెనూ పెంచి సరుకులను ప్రభుత్వమే నేరుగా అందజేయాలని కోరారు. కేంద్రాలకు సన్నబియ్యం సరఫరా చేసి మెరుగైన వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9వ తేదీన జరగనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని దారయ్య పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ సమస్యలపై వినతిపత్రాన్ని కుక్కునూరు ఐసీడీఎస్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కొన్నె లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూరాకుల బాబూరావు, గిరిజన సంఘం నాయకులు వరసా పాపారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, అంగన్ వాడీ యూనియన్ లీడర్లు కొలురి సైదా,చందా రమాదేవి, పిట్టా రమాదేవి, మడకం బద్రి, సుపా భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, పురుగు మందుల దుకాణాలు తనిఖీ

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెంలో ఎరువులు, పురుగుమందుల దుకాణాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్‌బాష తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈయన పలు సూచనలు చేశారు. నిబంధనలు అతిక్రమించి ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. అధిక ధరలకు అమ్మినా, నాణ్యతలేని మందులు విక్రయించినా చర్యలు ఉంటాయని తెలిపారు. ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు. ఖరీఫ్‌లో నాట్లు వేసుకునేందుకు వరి నారులను సిద్ధం చేసు కోవాలని ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవా లని అన్నారు. రైతుల కోసం నిర్వహించే పొలం పిలుస్తుంది కార్యక్రమాలను సద్వినియోగించు కోవాలని రైతులకు తెలిపారు. ఈయనతోపాటు లింగపాలెం మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్, జిల్లా కోశాధికారి ఎం. క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు.

గురువారం స్థానిక నరసింహారావు పేట శ్రీచైతన్య విద్యాసంస్థ సరస్వతీ భవనం వద్ద ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, జిల్లా కోశాధికారి క్రాంతి కుమార్ మాట్లాడుతూ శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ముద్రించిన పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం వారు ముద్రించి విక్రయిస్తున్న పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు సీజ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. విద్యను వ్యాపారం చేస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, శివాజీ, వర్మ, నాని, కృష్ణరాజు, శివ పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ 55వ పుట్టినరోజు వేడుకలను కొయ్యలగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కప్పల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు.

సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా సెక్రెటరీ పొన్నా రామచంద్రరావు చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రాజారత్నం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఈనాటి వరకు రాహుల్ గాంధీ కుటుంబం ప్రాణ త్యాగాలు చేసిందని అన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల ప్రాణ త్యాగాల వలన భారతదేశంలోని అందరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యంతో ఉండగలుగు తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దారం సత్తిరాజు, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మద్దుకూరి బుచ్చిరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: రాష్ట్రంలో మహిళలపై, చిన్నారులపై దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని వైసీపీ రాష్ట్ర ప్రచార

కార్యదర్శి చిటికెన శ్రీనివాస్ అన్నారు. గురువారం కొయ్యల గూడెంలోని ఆయన స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయాలన్నారు. అధికారాన్ని ఉపయోగించి ప్రతిపక్షం గొంతు నులిమే ప్రయత్నం చేయకుండా పరిపాలనపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ నాయకులు చిడిపి రవి, చిటికిన నాగార్జున, మారిశెట్టి శ్రీనివాస్, నిక్కర నాగేశ్వరరావు, తోర్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

21న యోగాంధ్ర విజయవంతం చేయండి

-యోగాంధ్రపై సీఎం వీడియో కాన్ఫరెన్స్
-పాల్గొన్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి,
జెసి. పి. ధాత్రిరెడ్డి

విశాలాంధ్ర-ఏలూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుంచి గురువారం యోగాంధ్ర కార్యక్రమం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి విజయవంతం చేయాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటుచేసుకునే విధంగా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని 605 సచివాలయాల పరిధిలో 5445 ప్రాంతాల్లో ఈనెల 21వ తేదీన ప్రభుత్వం నిర్దేశించిన యోగా ప్రోటోకాల్‌ను నిర్వహించాలన్నారు. పేర్లు నమోదు చేసుకున్న పౌరులందరూ పాల్గొనేలా చొరవ చూపాలన్నారు.

జిల్లాలో ఇంతవరకు 8,53,111 మంది యోగాంధ్ర కార్యక్రమం యాప్‌లో తమపేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో యోగాభ్యాసన కార్యక్రమంలో పాల్గొన్న వారిలో 6,29,191 మందికి సర్టిఫికెట్లు జారీచేయడం జరిగిందని, 1,82,644 మందికి ఎక్స్ లర్స్ సర్టిఫికెట్లు జారీచేశారన్నారు. ఈనెల 21వ తేదీన ఏలూరు నగరంలో జిల్లాస్థాయి యోగా కార్యక్రమాన్ని సుమారు 6 వేల మందితో సర్. సి.ఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏలూరులోని ఇండోర్ స్టేడియం,ఎఎస్ఆర్ స్టేడియంలో కూడా యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమావేశంలో డిఆర్ ఓ వి. విశ్వేశ్వర రావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ విజయరాజు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎ.భానుప్రతాప్, డీఈఓ వెంకటలక్ష్మమ్మ, సెట్ వెల్ సీఈఓ కె.ఎస్.ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ముక్కంటి, ఆర్ఐఓ యోహాన్, ఆయుష్ డిడి లక్ష్మి శారద, డిఎంహెచ్ఓ డా.ఆర్.మాలిని, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ పట్టాదారులకు ఉచిత సేవ

విశాలాంధ్ర -ఏలూరు : సర్వే పూర్తయిన గ్రామాల్లో వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూయజమానులు వారి భూములను విభజన చేసేందుకు ప్రభుత్వంవారు నిర్దేశించిన రూ.500 రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితంగా ఈ సేవను పొందుటకు అవకాశం కల్పించినట్టు జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. దీనికి కేవలం నామమాత్రపు దరఖాస్తు రుసుము రూ.50లను గ్రామ సచివాలయంలో చెల్లించి ఈనెల 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకొనవలసినదిగా జేసీ ధాత్రిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సదవకాశాన్ని జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకుని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించుకోవలసినదిగా కోరారు. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకములైన "అన్నదాత సుఖీభవ", "తల్లికి వందనం", ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకములకు అర్హులుగా గుర్తించబడతారని తెలిపారు. జాయింట్ పట్టా విభజన కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా జేసీ తెలియజేసారు.

అందరి బాధ్యత

(1వ పేజీ తరువాయి)

రూ. 31.40 లక్షల రుణాలను అందజేసారు. అనంతరం నాటుసారా రహిత జిల్లాగా ఏలూరును నిలుపుతామని, నాటు సారా జోలికి వెళ్లబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నాటుసారా జోలికి వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. నవోదయం 2.0 కార్యక్రమం కింద ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాటుసారా విడిచిన కుటుంబాలను ఆదుకునేందుకు వివిధ సంక్షేమ శాఖల ద్వారా సర్వే నిర్వహించి వారికి అవసరమైన ఉపాధికార్యక్రమాలు చేపట్టమన్నారు. అతి తక్కువ కాలంలోనే 40 కుటుంబాలకు రూ. 31.40 లక్షలు రుణాలు అందించగలిగామన్నారు. రుణాలు పొంది తిరిగి నాటుసారా జోలికి వెళితే కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. నాటుసారా తయారీపై 14405 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం అందించాలన్నారు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా తయారీకి సంబంధించి 745 కేసులు నమోదు చేసి 754 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ నాటుసారా ఆరోగ్యానికి, సమాజానికి హానికరమన్నారు. నాటుసారా జోలికి వెళ్లకుండా ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు చక్కటి బాటలు వేసుకోవాలన్నారు. పాల వ్యాపారమే కాకుండా మిగిలిన చక్కటి వ్యాపారం కూడా చేపట్టాలని సూచించారు.

ఎక్సైజ్ డీసీ శ్రీలత మాట్లాడుతూ నాటుసారా రహిత గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను కలెక్టర్ నేతృత్వంలో అమలు చేస్తున్నామన్నారు.జిల్లాలో నాటుసారా తయారీకి సంబంధించి 132 కుటుంబాలను గుర్తించామని, వాటిలో 40 కుటుంబాలకు ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంకు రుణాల కింద రూ.31.40 లక్షలు అందించడం జరుగుతున్నదన్నారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నవోదయం కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో జిల్లా కలెక్టర్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావు, ఎక్సైజ్ సూపరింటెం డెంట్ ఎ. ఆవులయ్య, అసిస్టెంట్ కమిషనర్లు కె.వి.ఎన్. ప్రభుకుమార్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి. పాండురంగారావు, డిఆర్డిఏ పిడి డాక్టర్ ఆర్. విజయరాజు, పలువురు ఎక్సైజ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పొలాల ముంపు

(1వ పేజీ తరువాయి)

బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సుమారు 21 కోట్ల రూపాయలతో రహదారి వెడల్పు చేసి నిర్మాణం చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ వెడల్పు మాత్రమే పూర్తయ్యిందని, ఉన్న పనులు పూర్తి కాలేదని అప్పటినుండి నేటి వరకు ఈ రోడ్డు పరిస్థితి అగమ్య గోచరంగా తయారై రాకపోకలకు ఇబ్బందులు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ బంగళా వద్దగల కల్వర్టుకు ఉన్న తూరలు కుంగి పోవడంతో వర్షపునీరు తూరలు గుండా ప్రవహించే పరిస్థితి లేదని దీని వలన సుమారు 1000 ఎకరాల రైతులు ముంపునకు గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై పలుమార్లు నాయకులకు, అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ దీనిపై ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో నిరసన చేపట్టాల్సి వచ్చిందని తెలిపారు. రాబోయే వర్షాకాలం నాటికి కనీసం తూరల్లో ఉన్న మట్టిని తొలగించి కనీస మరమ్మతులు చేపట్టకపోతే పొలాలు ముంపుతో పాటు రాకపోకలు సైతం సాధ్యం కాదని వాపోయారు. అధికారులు, నాయకులు సత్వరమే స్పందించి ఈ కల్వర్టు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చిన్నకొండేపూడి, చీపురుపల్లి గ్రామాలకు చెందిన రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించాలి

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామంలో క్యాంపెయిన్ నిర్వహిస్తున్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను విద్యార్థు లకు వారి తల్లిదండ్రులకు వివరిస్తు న్నారు. జూనియర్ కళాశాలలో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించిందని ఈ కళాశాలలో వినియోగించుకోవాలని సిబ్బంది కోరుతున్నారు. క్యాంపెయిన్‌లో లెక్చరర్లు జి.డేవిడ్, యు.నాగమణి, శారద, విజయ్ కుమారి పాల్గొంటున్నారు. క్యాంపెయిన్ నిర్వహించడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి స్పందన వస్తుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

CHANGE OF NAME
I, MUTHABATTULA SIREESHA (New Name), W/O Muthabattula Naresh, Previously Called MUTTABATTULA SIREESHA (Old Name), Resident of D.No.No.3-141, Penumarru, Village, Yelamanchili Mandalam, W.G.Dt, Pin:534268, Andhrapradesh. I have changed my name from MUTTABATTULA SIREESHA (Old Name) To MUTHABATTULA SIREESHA (New Name) for all practical purposes.

బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలి : డీసీసీ పిలుపు

విశాలాంధ్ర- ఏలూరు : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్‌రావు పిలుపు నిచ్చారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు లోకసభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఏలూరులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనాల మాట్లాడుతూ దేశానికి దిశ దశ మార్చిన ఘనత ఇందిరా గాంధీ కుటుంబం అని, రాజీవ్ గాంధీ కృషి వల్ల సైన్స్ అండ్ టెక్నాలజీలో దేశం అగ్రభాగాన నిలిచిందని కొనియాడారు. అలాంటి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీ ప్రస్తుత పరిస్థితులకు సరైన నాయకత్వం అందించగల సమర్థుడన్నారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, తాళ్లూరి చక్రవర్తి, బ్లాక్ -1 అధ్యక్షులు చక్కగుప్తా, బ్లాక్ -2 అధ్యక్షులు లంక రామ్మోహన్, బాబుప్రసాద్, వెంకట రమణ, తీడ సత్యనారాయణ, దుండుబోయిన చంద్రశేఖర్, కోసూరి చంద్రకాంతమ్మ, వేల్పుల వెంకటేశ్వరరావు, సుబ్బారావు, కందికుప్ప వెంకటేశ్వరరావు సేవాదళ్ సుబ్బారావు, మూర్తి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు అర్హత పొందిన విద్యార్థులు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం పంచాయతీలోని దిబ్బగూడెం మండల పరిషత్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు 5వ తరగతికి గురుకుల ప్రవేశ పరీక్షలకు అర్హత సాధించారు. బి. జస్విత ద్వారకాతిరుమల, ఎ.పూజిత, పెనుగొండ, ఎల్.హారిక ద్రాక్షరామం, బి.అభినయ్ నాగిరెడ్డి గూడెం గురుకుల పాఠశాలలో చేరేందుకు అర్హత సాధించినట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర

విశాలాంధ్ర-ఏలూరు: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని గురువారం కోటదిబ్బ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.గిరిబాబు మాట్లాడుతూ సమస్త మానవాళికి భారత దేశం అందించిన ఆరోగ్యం సమకూర్చు గొప్పవరం యోగా అన్నారు.ప్రతి ఒక్కరు యోగా ఆసనములు నేర్చుకుని ప్రతి దినము కొంత సమయం యోగా ఆసనములు వేసేందుకు కేటాయించాలన్నారు. కళాశాల సిపిడిసి సభ్యులు ఎల్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అయిన యువత మంచి నడవడికకు యోగా అభ్యసన ఉపయోగపడుతుందన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ యోగా బోధకులు ఆదినారాయణ యోగా వలన శారీరక ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు చేకూరుతుందని, యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగా బోధకులు విద్యార్థులు, కళాశాల సిబ్బందితో యోగా ఆసనములు చేయించారు. ఈ కార్యక్రమం యోగా దినోత్సవ కళాశాల ఇన్‌ఛార్జి టీవీ దుర్గాప్రసాద్ ఏర్పాటు చేయగా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు, వివిధ అతిథులు పాల్గొన్నారు.

కౌలు రైతులు విధిగా రైతు కార్డులు పొందాలి

విశాలాంధ్ర-ముదినేపల్లి : కౌలు రైతులంతా విధిగా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొందాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి వెంకటమణి సూచించారు. మండలంలోని సింగరాయపాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారి వద్ద కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. సి సి ఆర్ సి కార్డుల ద్వారా బ్యాంకు రుణాలు మాత్రమే కాకుండా పంట అమ్మకాలు చేసుకోవచ్చన్నారు. పంట విపత్తులు వచ్చిన నష్టపరిహారం పొందటానికి కౌలు రైతులంతా కార్డులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిన విమల, ఎంపీటీసీ ఏట వేణుమాధవ్, రైతులు పాల్గొన్నారు.

యోగాంధ్ర ట్రయల్ రన్

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఈనెల 21న జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి మధురవాడలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాలతో కలిసి గురువారం పరిశీలించారు. అక్కడి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. అనంతరం మధురవాడ నుంచి యోగాంధ్రా కార్యక్రమం జరగనున్న ఆర్కే బీచ్ వరకు జరిగిన ట్రయల్ రన్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్నారు. ప్రధాని మోదీ హాజరుకానున్న ఈ కార్యక్రమం దిగ్విజయవంతమై ప్రపంచం దృష్టిని ఆకర్షించనుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే, నర్సీపట్నం నియోజకవర్గ యోగాంధ్ర కార్యక్రమం ఇన్చార్జ్ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.

ప్రజలు భాగస్వామ్యంతో యోగ దినోత్సవం

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజలు భాగస్వామ్యంతో యోగ దినోత్సవం విజయవంతం అవుతుందని మండల ప్రత్యేక అధికారి ఏపీడీ రాంప్రసాద్ అన్నారు. మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ ఎమ్ భారతి, తహసీల్దార్ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా యోగ దినోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో 178 యోగ సెంటర్ల ద్వారా 31వేల మందికి శుక్రవారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ యోగా చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ యోగా చేసిన వారికి రెండు రకాల గుర్తింపు పత్రాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. మన ప్రాచీన భారతదేశ పురాతన ఆరోగ్య మాత్రం లాంటిది యోగా అన్నారు. కావున ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాయం అయ్యి ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డు చిన్నారికి సత్కారం

విశాలాంధ్ర - కొవ్వూరు :తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థి జ్ఞాపకశక్తి అతిచిన్న వయసులోనే గణితంలో ఐదు ప్రపంచ రికార్డులు సాధించిన పిల్ల దోలా కృష్ణ అభినందనీయుడని ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్ అన్నారు. గణితంలో గిన్నిస్ బుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో స్థానం పొందిన కొవ్వూరు పట్టణానికి చెందిన పిల్ల దోలా కృష్ణ గురువారం ఎస్సీ కమిషన్ చైర్మన్ కేస్ జవహర్‌ను కొవ్వూరు పట్టణంలోని ఆయన కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి జవహర్ చేతుల మీదుగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గోల్డ్ మెడలను పొందారు. ఈ సందర్భంగా కె ఎస్ జవహర్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే గణితంలో విశిష్ట ప్రతిభను కనబరిచి ప్రపంచంలోనే ఐదు ప్రపంచ రికార్డులను పొందడం అభినందనీయమన్నారు.

ఉప్పునీటి సమస్యకు పరిష్కారం : ఎంపీ హరీష్

విశాలాంధ్ర - అమలాపురం : ఎన్నో ఏళ్లుగా రైతుల పంట పొలాల చొచ్చుకుపోతున్న ఉప్పునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఉప్పలగుప్తం మండలం రైతులకు తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ విప్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి తెలిపారు. అమలాపురం నియోజకవర్గంలోని ఉప్పలగుప్తం మండలంలో మెయిన్ డ్రైన్ నుంచి సముద్రంలో కలసే డ్రైన్ కాలువ పూడుకుపోవడం, కాలువ గట్లు బలహీన పడడంతో మండలంలోని అన్ని గ్రామాల పంటపొలాల్లోకి సముద్రపు నీరు చేసి పంట నష్టం జరగడమే కాకుండా కొబ్బరి చెట్లు సైతం దెబ్బతింటున్నాయని అమలాపురంలోని ఎంపీ నివాసం వద్ద హరీష్‌ను కలసిన రైతులు వాపోయారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని కోరడంతో త్వరలో సమస్య ప్రాంతాన్ని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు శాశ్వత పరిష్కారం చేయడాని సమస్యను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి ఎంపీ హరీష్ బాలయోగి రైతులకు తెలిపారు.

యోగా దినచర్యగా అలవర్చుకోవాలి : ఆర్డీవో

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లా కలెక్టరం ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి జూన్ 21 వరకు నిర్వహించబడుతున్న యోగ మాసోత్సవాలు జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకోవడం జరుగుతోందని జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక గ్రాంట్ ట్రంక్ రోడ్డు లో జిల్లా క్రీడాసాధికత సంస్థ, జిల్లా ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా సాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి సీతారామ మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నాలుగు రోజులకే పరిమితం కాకుండా యోగాన్ని ప్రతి రోజు దినచర్యగా అలవర్చుకోవాలి, నిత్య సాధన చేయాలని సూచించారు. యోగా సాధన కార్యక్రమం జీవన విధానంగా స్వీకరిస్తేనే శారీరక, మానసిక ఆరోగ్యాల్లో ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో, రాజమహేంద్రవరం జిల్లా నుంచి శిక్షణ పొందిన ప్రతి యోగ సాధకులు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలియ చేశారు. అదే సమయంలో రాజమహేంద్రవరం, ఇతర మున్సిపాలిటీ పరిధిలో, ప్రతి మండల, గ్రామ , సచివాలయ , ముఖ్య ప్రాంతాల్లో యోగ సాధన శిక్షణ కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలోని మండల, జిల్లా స్థాయిల్లో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి, నిత్య యోగా సాధన చెయ్యడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాసాధికత అధికారి డి ఎమ్ ఎమ్ శేషగిరి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎస్. మాధవరావు, ఆయుష్ వైద్యులు డా. కె.సీహెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి శ్రీమతి పి. కేజియా, డీ ఐ వో డా కోమలి, డా. అల్లూరి రామలింగయ్య ప్రభుత్వ హోమియో కళాశాల ప్రిన్సిపల్ డా. కెవివిఎస్. సత్య కుమార్, సూపరింటెండెంట్ పీవీవీఎస్.ఎన్. చౌదరీ, క్రీడాకారులు, ఇతర శాఖల అధికారులు, వైద్యాధికారులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయుష్ వైద్య ఆరోగ్య, హోమియో శాఖల వైద్యులు, విద్యార్థులు, యోగా సాధకులు పాల్గొన్నారు.

డయేరియా వ్యాధిపై అవగాహన ఉండాలి : డా చప్పిడి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ స్థానిక గాంధీనగర్ వంటిమామిడి జంక్షన్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై మద్దా వికాష్ అధ్యక్షతన డేయేరియా వ్యాధిపట్ల ప్రజలకు అవగాహనా కార్యక్రమం వ్యాధి సోకకుండా తీసుకోవలిసిన జాగ్రత్తలను గుర్చి గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై పెంకె గోవిందరాజు, విశిష్ట అతిథిగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ డయేరియా వ్యాధి ముఖ్యంగా అపరిశుభ్ర వాతావరణ వలన, జంక్ ఫుడ్స్, శీతల పానీయాలు, సరిగ్గా ఉడకని మాంసపు ఆహారం వలన ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని తరచూ చేతులను శుభ్రం చేసుకుంటూ వేడి వేడి ఆహార పదార్థాలను తినడం వలన ఈ వ్యాధి నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అన్నారు. ముఖ్యంగా పిల్లలకు ఈ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నందువలన రోటా వైరస్ టీకా పిల్లలకు వేయించినట్లయితే వారికి వ్యాధి సోకకుండా ప్రమాదం తక్కువగా ఉంటుందని, అలాగే మన ఇంటి పరిసర ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఈ వ్యాధి సోకకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. క్లబ్ గవర్నర్ ఆలై పెంకె గోవిందరాజు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉన్న చోట ప్రయాణీకులకు అతిసారం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై నీలపాల శ్రీనివాసరావు, డిసిటి అలై కిరణ్ కుమార్, డిస్ట్రిక్ట్ చైర్మన్ అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ అలై శ్రీదేవి, అలై రజని గౌరి, అలై కుమార్, పద్మారం ఎల్ఎంఎఫ్ క్లబ్ అధ్యక్షులు అలై భద్రం, అలై సిహెచ్ గణేష్ పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - పిఠాపురం : ప్రజలకు ఏ కష్టం వచ్చినా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పిఠాపురం ఎమ్మెల్యే కొణిదల పవన్ కళ్యాణ్ అన్ని విధాలుగా అండగా ఉంటారని పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసురావు తెలియజేశారు. పిఠాపురం నియోజకవర్గం సంబంధించి సుమారు 325 ఎలక్ట్రికల్ కిట్లను ఎలక్ట్రిషన్లకు మర్రెడ్డి శ్రీనివాసురావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మురాలశెట్టి సునీల్, చెల్లుబోయిన ప్రమీల నాగేశ్వరరావు, మేళం బాబి, చెల్లుబోయిన సతీష్, పిల్లా శివశంకర్, జవ్వాది ప్రసాద్ దానం లాజర్ బాబు, బివెన్ రాజు, జన సైనికులు వీర మహిళలు, ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వియ్యపు రామన్నరాజు, పెదిరెడ్ల నందిబాబు, బండారు నాగ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవంపై చర్చ

విశాలాంధ్ర - అనపర్తి : ఈ నెల 21న విశాఖ పట్నంలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చర్చించారు. గురువారం విజయనగరం మినిస్టర్ క్యాంపు కార్యాలయంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ, ఎస్ఈఆర్పి, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను నియోజకవర్గ పరిశీలకులు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి యోగా దినోత్సవం ఏర్పాట్లపై చర్చించడం జరిగింది. అనంతరం విజయనగరం పూసపాటి అశోక్ గజ పతిరాజు బంగ్లాలో గజపతిరాజు, ఎమ్మెల్యే అదితి వెంకటలక్ష్మి, ఎమ్మెల్సీ పాలకపాటి రఘు వర్మను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

మున్సిపల్ కమిషనర్‌పై బదిలీ వేటు ?

విశాలాంధ్ర -కొవ్వూరు : కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ నాగేంద్ర కుమార్పై బదిలీ వేటు పడింది. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. దీంతో ఆయనను బదిలీ చేసి రాష్ట్ర కార్యాలయంలో రిపోర్ట్ చేయవలసిందిగా ఆదేశాలు అందాయి. అయితే కమిషనర్ నాగేంద్ర కుమార్ ఈనెల 21 జరిగే ప్రధానమంత్రి ప్రోగామ్ నిమిత్తం విశాఖపట్నంలో ఉన్నారు. దీంతో మున్సిపల్ ఏఈ సందీప్‌కు జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారని తెలుస్తోంది. కమిషనర్ బదిలీ వెనుక కొన్ని శక్తులు 2015 పుష్కరాల్లో కమీషనర్ గా వ్యవహరించిన నాగేంద్ర కుమార్‌ను ప్రస్తుత ప్రభుత్వం ఆయన అనుభవం పరిగణలోకి తీసుకొని మరలా కమిషనర్‌గా తీసుకున్న వచ్చింది. ఇంతలో హఠాత్తుగా బదిలీ రావడం అధికార పార్టీ నాయకులకి ఆశ్చర్యంగా ఉందని పలువురు చెప్పుకుంటున్నారు.

పరిశుభ్రతతో అతిసార వ్యాధి తరిమికొడదాం

విశాలాంధ్ర - ఆలమూరు : పరిసరాల పరిశుభ్రతతో అతిశర వ్యాధిని తరిమికొడదామని పిహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ డి సాయి కిషోర్, డాక్టర్ ఎన్ లక్ష్మీ స్నేహ, డాక్టర్ బి అనంత రామకృష్ణ అన్నారు. జూన్ 16 నుంచి జూలై 31 వరకు జరిగే అతిసార నివారణ దినోత్సవాలలో భాగంగా మండలంలోని పెదపళ్ల, చొప్పెల్ల పిహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ గురువారం వారి సమక్షంలో నిర్వహించారు. ముందుగా బాలల్లో ఈ వ్యాధిని గుర్తించే విధానాన్ని క్షుణ్ణంగా వివరించారు. ఈ వ్యాధి సోకిన వారికి తల్లిపాలు త్రాగక పోవడం, పల్చటి విరోచనాలు, మూర్ఛ, జ్వరం, మలంలో రక్తం, అరికాళ్ళు అరిచేతులు పసుపు పచ్చ రంగులో ఉండటం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నివారణకు శరీర, పరిసరాల శుభ్రతతో పాటు విటమిన్ ఏ, ఓఆర్ఎస్, స్వచ్ఛమైన త్రాగునీరు, తల్లిపాలు వంటి వాటితో నివారించవచ్చు అన్నారు. సోకిన వెంటనే వైద్యుల సలహా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య విస్తరణ అధికారి కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు బి సూర్యనారాయణ, రాజా అక్కుల, సిహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎంపీహెచ్ఎస్‌లు శివ ప్రసాద్ పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆపార్టీ ఆధ్వర్యంలో రాజమండ్రిలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లాధ్యక్షులు టి.కె.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గౌతమి జీవ కారుణ్య సంఘంలో వృద్ధులు, అనాధ పిల్లల మధ్య కేక్‌కట్ చేసి, మామిడిపండ్లు పంచారు. ఈ సందర్భంగా టి.కె. విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాల్సిన అవసరం ఉందన్నారు. మోదీ ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను బడా నేతలకు కట్టబెట్టారని, ప్రవేటీకరణే ప్రధాన లక్ష్యంగా పాలన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ కంపెనీలను కారు చౌకగా అమ్మేయగా, నేడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రవేటీకరించేందుకు కుట్ర జరుగుతుందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు యాభై శాతం రిజర్వేషన్లు ఇస్తారని, అది రాహుల్ గాంధీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ వడయార్, బెజవాడ రంగారావు, దేవత సుధాకర్, మోత శారద, బతిన చందరావు, కొండా శ్రీను, వాళ్ళ వీరభద్రరావు, మాసారపు అప్పారావు, కిషోర్ కుమార్ జైన్, షేక్ జయలలిత, మోర్తా రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం

విశాలాంధ్ర – కాకినాడ : స్థానిక భానుగుడి వద్ద ఉన్న సన్ రైస్ ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా డా బొండ సూర్య రావు, డా అద్దాల సత్యనారాయణచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అద్దాల మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత అని, ఇందులో ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలో (sickle-shaped) ఉంటాయని, సాధారణ ఎర్ర రక్త కణాలు గుండ్రంగా, మృదువుగా ఉంటాయని, అయితే సికిల్ సెల్ అనీమియాలో, ఎర్ర రక్త కణాలు గట్టిగా, గరుకుగా, కొడవలి ఆకారంలో ఉండటం కారణంగా, ఇవి రక్తనాళాల ద్వారా సరిగ్గా ప్రవహించలేవని, దీని వలన నొప్పి మరియు ఇతర ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. అలసట ,బలహీనత. నొప్పి, ముఖ్యంగా చేతులు, కాళ్ళు మరియు వెన్ను నొప్పి. పొత్తి కడుపు నొప్పి. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. చిన్న పిల్లలలో, చేతులు మరియు కాళ్ళలో వాపు. జ్వరం మరియు ఇన్ఫెక్షన్లు. పెరిగిన గుండె రేటు మరియు చర్మం రంగులో మార్పులు వస్తాయన్నారు. డా బొండ సూర్యారావు మాట్లాడుతూ" సికిల్ సెల్ అనీమియా అనేది హిమోగ్లోబిన్ అనే ప్రోటీన్‌లో లోపం వలన వస్తుందని, దీనికి చికిత్స, సికిల్ సెల్ అనీమియాను నయం చేయడానికి ప్రస్తుతం వైద్యం లేదని, కానీ లక్షణాలను నిర్వహించడానికి చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఐడిఎ సభ్యులు డా శ్రీవల్లి, డా సిరాజ్ ఆసుపత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు సత్వరమే చర్యలు : ఎంపీ హరీష్

విశాలాంధ్ర – అమలాపురం : గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా సత్వరమే చర్యలు చేపట్టాలని అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అధికారుల ఆదేశించారు. గురువారం అమలాపురం నల్లవంతెన సమీపంలోని ఎంపీ నివాసం వద్ద గ్రామీణ త్రాగునీటి సరఫరా అధికారులతో ఎంపీ గంటి హరీష్ బాలయోగి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అత్యవసర ప్రదేశాల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అమలాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ కృష్ణారెడ్డి, ముమ్మిడివరం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టీవీ రాంప్రసాద్, మండపేట సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ జి రామారావు, అమలాపురం సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పార్థసారథి, రాజోలు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏవీఎస్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : అభివృద్ధే లక్ష్యంలగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వానికి ముందు...తరువాత అనే రీతిలో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రాజమండ్రి 9 వ వార్డు ఎస్‌బిఐ కాలనీ వద్ద 61 లక్షలు, జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న హోమ్ కంఫర్ట్స్ వద్ద సుమారు రూ.70 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ వార్డులో ఏడు కోట్ల రూపాయిలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా అభివృద్ధి కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో చూస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ప్రతి డివిజన్‌లోను మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఇంటర్నల్ రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రోడ్లు, డ్రైనేజీలతో పాటు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాది కాలంలో నగరంలో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మాజీ కార్పొరేటర్ కోసూరి చండీప్రియ, నాయకులు మరుకుర్తి శివకుమార్,ముసిని బాబురావు, సిహెచ్ రామారావు, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మహబూబ్ ఖాన్, తీడ ఆదిబాబు, విశ్వనాదరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతతో అధికారులు విధులు నిర్వహించాలి : సీతారాం ప్రసాద్

విశాలాంధ్ర– పెరవలి : కొందరు అధికారుల నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారని అందుకు నిదర్శనం గత మండలపరిషత్ సమావేశంలో రాసిన మినిట్స్ బుక్ కనిపించకపోవడమే అని కొందరు ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీయడం జరిగింది. గురువారం మండలపరిషత్ కార్యాలయం నందు యంపిపి కార్నర్ల సీతారామ్ ప్రసాద్ అధ్యక్షతన మండలపరిషత్ సమావేశం నిర్వహించచం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ఇందులో భాగంగానే పలువురు ఎంపిటిసీలు గత సమావేశంలో వివరించిన సమస్యలపై వివరణ ఇవ్వాలని కోరగా అందుకు గత సమావేశంలో రాసిన మినిట్స్ మిస్సయ్యాయని అధికారులు తెలియచేయడంపై వివరణ కోరిన ఎంపిటిసీలు రవి వెంకటేశ్వరరావు, పాలేస్వరావులు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోవడం జరిగింది. అధికారులు వారికి నచ్చచెప్పి సమావేశానికి తీసుకురావడంతో సమావేశం ముందుకు కొనసాగించడం జరిగింది. పారిశుద్ధ్య సమస్యపై అన్నవరప్పాడు ఖండవల్లి గ్రామాలలో చాలా సమస్యగా ఉందని అందుకు అధికారులు వెంటనే సమస్య పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో యంపీపీ సీతారామ్ ప్రసాద్ మాట్లాడుతూ కొందరు అధికారులు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ కార్యక్రమాలపై సమాచారం సరిగ్గా ఇవ్వడం లేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తపరచారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం : శంకర్‌రావు

విశాలాంధ్ర – రాజమండ్రి సిటీ : తమ బ్యాంకు ఖాతాదారులకు వేగవంతమైన మెరుగైన సేవలు అందిస్తామని రాజమండ్రి ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఛలా శంకర్‌రావు స్పష్టం చేసారు. గురువారం బ్యాంక్ ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పాలక వర్గం బాధ్యతలు చేపట్టక ముందు రూ. 115 కోట్లు ఖాతాదారుల వద్ద లోన్ల రూపంలో బకాయిలు ఉన్నాయన్నారు. సిబ్బంది, డైరెక్టర్లు అందరు కలిసి రెండు సార్లు బోర్డు మీటింగ్‌లు ఏర్పాటు చేసుకుని బకాయిల వసూళ్లపై సుదీర్ఘంగా చర్చించి కార్యాచరణ రూపొందించామన్నారు. ఇద్దరేసి చొప్పున డైరెక్టర్లు బ్రాంజీలలో నాలుగైదు రోజులు మకాం ఉండి మొండి బాకీలు వసూలు చేసామని చెప్పారు. రూ.115 కోట్ల బకాయిలలో 95 కోట్ల రూపాయిలు 745 ఖాతాదారుల నుంచి రికవరీ చేయగలిగామన్నారు. ఇది ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్ చరిత్రలోనే చెప్పుకోదగ విషయమన్నారు. గత పాలక వర్గాలు బ్యాంక్ అభివృద్ధి కాకుండా చేసారని, అయితే తమ పాలక వర్గం హాయంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. తాము అధికారం చేపట్టిన తరువాత రూ.407 కోట్ల రుణాలు మంజూరు చేసామన్నారు. తమ హయాంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రసంశలు బ్యాంక్ సాధించిందని అన్నారు. ఫలితంగా ఖాతాదారులకు డివిడెంట్ ఇచ్చేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. దీంతో 98 వేల ఖాతాదారులకు ఒక కోటి 80 లక్షల రూపాయిలు డివిడెంట్ ఇచ్చామన్నారు.

25న 'వికాస' నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర – కాకినాడ : 'వికాస' ఆధ్వర్యంలో ఈ నెల 25 బుధవారం నుంచి డిడియుజికెవై సెంటర్ వాకలపూడి, కాకినాడలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని, ఈ శిక్షణకు ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన 18 నుంచి 30 సం.లోపు పురుష అభ్యర్థులు అర్హులు. టు వీలర్ టెక్నీషియన్, వేర్‌హౌస్ ఎగ్జిక్యూటివ్ కోర్సులకు 3 నెలలు శిక్షణ ఇచ్చి అనంతరం ప్రవైటు సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తారు. శిక్షణ అనంతరం సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణ సమయంలో ఉచిత భోజనం, వసతి, యూనిఫారమ్, స్టడీమెటీరియల్ అందించబడును. పైకోర్సులతో పాటు అదనంగా బేసిక్ కంప్యూటర్ కోర్సు, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24 మంగళవారంలోపు సెల్ నెంబర్లను 8328483297, 8978475164 సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను.

ఘనంగా రాహుల్ జన్మదిన వేడుక

విశాలాంధ్ర – మామిడికుదురు : కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు గురువారం నగరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి అందరికీ స్వీట్లు పంచి రాహుల్‌గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. చిట్టిబాబు మాట్లాడుతూ భారతదేశంలో కుల, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయాలు చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పడానికి, పేద ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి, భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4000 కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలు అందరిని ఒకే త్రాటిపై నడిపించిన ప్రజానాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు అప్పన శ్రీరామకృష్ణ, మండల వైస్‌ప్రెసిడెంట్ బత్తుల సురేష్‌బాబు, అంబాజీపేట మండల ప్రెసిడెంట్ దొమ్మేటి వినోద్‌కుమార్, జిల్లా కార్యదర్శి గెడ్డం వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు, వానరాశి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి

విశాలాంధ్ర – అనపర్తి : పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో సమిష్టిగా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. వైఎస్సార్ సిపి అనపర్తి మండల యువజన విభాగం అధ్యక్షులు గొలుగూరి సురేంద్ర రెడ్డి,మండల పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి సత్తి సుబ్బారెడ్డి,మండల విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా సబ్బెళ్ళ నాగిరెడ్డి(జూనియర్) నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మండల స్థాయి పదవుల్లో నూతనంగా నియమితులైన నేతలకు శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,ఉప సర్పంచ్ సబ్బెళ్ళ నాగిరెడ్డి, కొండేటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : యోగాంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో, సమన్వయం చేసుకోవడం అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, జిల్లా కలెక్టర్‌లతో యోగాంధ్ర కార్యక్రమం ప్రజల్లోకి విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించడంపై గత 30 రోజులుగా చేపడుతున్న ప్రక్రియ చివరి దశకు చేరుకోవడం, రానున్న రెండు రోజులు మరింత సమర్థవంతంగా సమన్వయం చేసుకోవడంపై దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో యోగాంధ్రా సాధన కార్యక్రమంలో 7,71,000 మందిని భాగస్వామ్యం చెయ్యాలని లక్ష్యం నిర్దేశించగా 8,61,979 మంది వారి పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో 4,400 మంది యోగా శిక్షకులుగా పేర్లు నమోదు చేసుకోవలసి ఉండగా 5,567 మంది నమోదు చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా, నియోజక వర్గం, మండల, గ్రామ, సచివాలయాల పరిధిలో వేడుకగా యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం కోసం ప్రత్యేక అధికారులు, ఇతర క్షేత్ర స్థాయి అధికారులను, అన్నీ ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలను సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, సిపిఓ, జాయింట్ డైరెక్టర్ ఎల్ అప్పల కొండ, ఆయుష్ వైద్యులు డా. కె.సి.హెచ్. రమేష్, ఆయుష్ నోడల్ అధికారి శ్రీమతి పి. కేజియా, డివిజనల్ అభివృద్ధి అధికారులు. పి వీణా దేవి, ఏ. స్లీవా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ షాపులో చోరీ

విశాలాంధ్ర - సామర్లకోట : వినాయక మొబైల్ యాక్సెసరీస్‌లో భారీ దొంగతనం జరిగింది. స్టేషన్ సెంటర్ లక్ష్మీ జెరాక్స్ ఎదురుగా గల వినాయక మొబైల్ ఎక్సేరీస్ సెల్ఫోన్ షాప్‌లో బుధవారం రాత్రి భారీ దొంగతనం జరిగింది. షాపు షట్టర్లు గుణపాలతో పైకిలేపి తెరిచి సుమారు రూ.8 లక్షల విలువ చేసే మొబైల్ ఫోన్లు రూ.80,000 నగదు అపహరించినట్లుగా షాపు యజమానులు తెలియజేశారు. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలా ఉండగా ఇటీవల కాలంలో సామర్లకోట పట్టణంలో రాత్రిపూట తరచుగా దొంగతనాలు జరుగుతుండడం గమనార్హం.

వెంకన్నకు వెండి కిరీటం, వాటర్ కూలర్స్ వితరణ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామికి గురువారం దాతలు వెండి కిరీటాన్ని సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరుకు చెందిన రాయపురెడ్డి ప్రవల్లిక, వారి కుటుంబ సభ్యులు 150 గ్రాముల వెండి కిరీటాన్ని స్వామి వారికి విరాళంగా అందజేసారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం వెండి కిరీటాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.కోస్టల్ బ్యాంక్ రావులపాలెం శాఖ: కోస్టల్ బ్యాంక్ రావులపాలెం వారు క్లస్టర్ హెడ్ ఉప్పులూరి హరిప్రియ, బ్రాంచ్ మేనేజర్ చి బాలకృష్ణ, బ్రాంచ్ సిబ్బంది లోవ ప్రసాద్ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి 500 లీటర్ల సామర్థ్యం గల అధునాతన వాటర్ కూలర్స్‌లను విరాళంగా అందజేశారు.

ప్రజా సమస్యలపై నిలదీత

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కార్యసుధ అధ్యక్షతన గురువారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఉన్న పలు సమస్యలపై ప్రజా ప్రతినిధులు అధికారు లను నిలదీశారు. ప్రస్తుతం పంటలు ప్రారంభం కాబోతున్నాయని సాగునీరు ఎద్దడి లేకుండా కాలవలను అభివృద్ధి చేయవలసిన అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడం పై పలు ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. తల్లికి వందనం సంబంధించి ప్రభుత్వం అనేక నిబంధనలలో కారణంగా కొంతమంది చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గుబ్బల తులసి కుమార్, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, సురేష్ కుమార్, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కు తాళం వేసి.. నిరసన

విశాలాంధ్ర - రాజోలు : మండలంలోని ములికిపల్లి గ్రామంలో బాలయోగి కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్థానికులు, విద్యార్థుల తల్లితం డ్రులు గురువారం తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాలకు అన్ని సౌకర్యాలు పుష్కలంగా ఉన్నప్పటికీ కేవలం ఒకటి రెండు తరగతులను కొనసాగించి మూడు, నాలుగు, ఐదు తరగతులకు చెందిన 37 మందిని పక్క గ్రామంలో సుమారు మూడు కిలోమీటర్ల మేర దూరంలో ఉన్న వేరే పాఠశాలకు వెళ్ళమనడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు, నాలుగు, ఐదు తరగతి చదువుతున్న చిన్న చిన్న పిల్లలు స్కూల్ బ్యాగ్‌తో ప్రధాన రహదారిపై అంత దూరం పంపలేమని మా స్కూలును మోడల్ స్కూల్‌గా గుర్తించి కొనసాగించాలని, లేనిపక్షంలో ఐదో తరగతి వరకు సాధారణ పాఠశాలగా కొనసాగించేలా చూడాలని అధికారులను కోరుతున్నారు.

కిమ్స్‌లో యోగాంధ్ర

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల మైదానంలో మహా యోగా కార్యక్రమం 'అంతర్జాతీయ యోగా దినోత్సవం' పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు 'యోగాంధ్ర-2025' కార్యక్రమంలో భాగంగా గురువారం కిమ్స్ మెడికల్ కాలేజీ ఆవరణలో యోగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కిమ్స్ చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు, ఎండి రవి కిరణ్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా యోగా కార్యక్రమానికి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి, స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, జాయింట్ కలెక్టర్ నిశాంతి, జిల్లా డిఆర్ఓ రాజా కుమారి, డిఎస్పి టిఎస్ఆర్కె ప్రసాద్, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ, మెట్ల రమణ బాబు మరియు యాళ్ల దొరబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనంద రావు మాట్లాడుతూ ప్రధాన మంత్రి పిలుపుతో, ముఖ్య మంత్రి ప్రోత్సాహంతో యోగా గురించి ప్రజలకు అవగా హన కలిగించడానికి ఈ మహా యోగా కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసిన కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుని ప్రశం సించారు. యోగాను దినచర్యలో భాగంగా చేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చాలా ముఖ్యమని, ప్రతి ఒక్కరు కనీసం 20 నిముషాలు తమ ఆరోగ్యం కోసం యోగా, వ్యాయామం చేయాలని ఎంపీ గంటి హరీష్ బాలయోగి సూచించారు. కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ 2047 నాటికి భారత ప్రభుత్వం వికసిత భారత దేశంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రతి భారతీయుడు ఆరోగ్యంగా, సంతోషముగా ఉండాలన్న మన ప్రధానిమోదీ ఆశయం చాలా గొప్పదని, అదే బాటలో ముఖ్యమంత్రి 'యోగాంధ్ర-2025' కార్య క్రమం లో భాగంగా మేము ఈ నెల 14, 16, 19వ తేదీలలో యోగ కార్యక్రమం నిర్వహించామని, 21న అదే విధంగా నిర్వహిస్తామని తెలిపారు. 2000 మందికి పైగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, పుర ప్రముఖులు, వాకర్స్ క్లబ్, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్, ప్రెస్ క్లబ్, ఐఎంఏ మొదలగు వివిధ స్థానిక అసోసియేషన్ సభ్యులు, ఎంఆర్ఓలు అశోక్ ప్రసాద్, వివిఎస్ దివాకర్, కిమ్స్ డీన్ డా ఆనంద్ ఆచార్య, మెడికల్ సూపరింటెండెంట్ డా పి సుబ్బారావు, కిమ్స్ వైస్ ప్రెసి డెంట్ మోహన రాజు, సిఏఓ రఘు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలాజీ హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన అప్పనపల్లి శ్రీ బాల బాలాజీస్వామి హుండీ లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. 85 రోజులకు ఆలయ ప్రధాన హుండీల నుంచి నగదు రూ.51,00,427 లక్షలు, అన్నప్రసాదం హుండీ నుండి నగదు రూ.50,115 వేలు వెరసి మొత్తం రూ.51,50,542 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయ సహాయ కమిషనర్ వి సత్యనారాయణ తెలిపారు. అదేవిధంగా వెంకన్న హుండీలో పలువురు భక్తులు విదేశీ కరెన్సీ నోట్లు వేశారు. 13 యూఎస్ఏ డాలర్స్, 10 యూకే పౌండ్స్, 9 మలేషియా రింగిట్స్ 1.50 కువైట్ దినార్లను స్వామి హుండీలో వేశారు. 8 గ్రాములు 600 మిల్లీ గ్రాముల బంగారం, 185 గ్రాములు వెండి స్వామికి కాను కలుగా వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఈవో ఎంకెటివియన్ ప్రసాద్, అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్ శ్రీనివాస్, అర్చక స్వాములు పాల్గొన్నారు.

పుస్తక గోడౌన్‌లో ఏపీసీ పరిశీలన

విశాలాంధ్ర - రావులపాలెం : స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో లైబ్రరీ పుస్తకాల గోడౌను డిప్యూటీ కలెక్టర్, సమగ్ర శిక్షా ఏపీసీ జి మమ్మీ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీసీ మమ్మీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 22 మండలాల పరిధిలోని 1,263 ప్రాథమిక పాఠశాలలకు, 66 ప్రాథమికోన్నత, 193 సెకండరీ, 50 సీనియర్ సెకండరీ పాఠశాలలకు 1,83,647 లైబ్రరీ పుస్తకాలు జిల్లాకు చేరుకున్నట్లు తెలిపారు. ఈ పుస్తకాలను ఒకటి రెండు రోజుల్లో మండల కేంద్రాలకు తరలించనున్నట్లు ఆమె తెలిపారు. నాలుగు రకాల టైటిల్స్ పుస్తకాలు జిల్లాకు వచ్చాయన్నారు. సమగ్రశిక్షా ఏఎంవో పి రాంబాబు మాట్లాడుతూ లైబ్రరీ పుస్తకాలను మండలాల వారీగా విభజన చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రాలకు తరలించిన అనం తరం మండల విద్యాశాఖాధికారులు లైబ్రరీ పుస్తకాలను వారికి కేటాయించిన సంఖ్య ఆధారంగా పాఠశాలలకు తరలించాల్సి ఉంటుందన్నారు. లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా ప్రధానోపాధ్యా యులు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా సీఎంవో బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ డి రమేష్‌బాబు, మండల విద్యాశాఖాధికారులు ఆర్ నాగకుమార్, బి శ్రీనివాసరాజు, సీఆర్ఎంటీలు నాగ రాజు, రాజేంద్రప్రసాద్, రాజబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యోగాతో మానసిక వికాసం

విశాలాంధ్ర-దేవరపల్లి: రాష్ట్ర స్థాయిలో జరగబోవు "ఇంటర్నేషనల్ యోగా డే" 21 సంబంధించి చేపట్టవలసిన కార్యక్రమాల గురించి దేవరపల్లి మండల పరిషత్ మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్. సత్యనారాయణ అధ్యక్షతన మండలంలోని అందరు గ్రామ స్థాయి నోడల్ అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు సమావేశము గురువారం నిర్వహించారు. ముఖ్య అతిధిగా మండల పరిషత్ అధ్యక్షులు కె.వి.కె. దుర్గారావు మాట్లాడుతూ ప్రజలందరూ యోగా చేయడం వలన శారీరక ధృడత్వముతో పాటు మానసిక వికాసము పొందుతారన్నారు. అల్లే మండల స్పెషల్ ఆఫీసర్ గ్రామ గ్రామాన ప్రజలకు విస్తృత ప్రచారం చేసి ప్రజలందరూ వారికి కేటాయించిన యోగాసాధన కేంద్రాలకు తరలి వచ్చే విధముగా ప్రయత్నం చెయ్యాలని, తగిన ఏర్పాట్లు చేయాలని అందరు పంచాయతి కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ వై.రాజారావు , తహసీల్దారు ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

'అకిరా మియావాకి' తోటల పెంపకం విస్తృత పరచాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : రాబోయే వర్షాకాలంలో జిల్లాలో మొక్కలు నాటుటకు అనువైన పరిస్థితులు నేపథ్యంలో "అకిరా మియావాకి" పద్ధతిలో మొక్కలు నాటడం ద్వారా దట్టమైన అడవులు పెంచడా నికి విస్తృత ప్రచారం కల్పించి , జిల్లాలో ఈ పథకం విజయవంతం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లాలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ "అకిరా మియావాకీ" విధానం ద్వారా జిల్లాలోని అన్ని మండలాలలో గుర్తించిన ప్రదేశాలలో మొక్కలు పెంచుటకు గత సంవత్సరం సెప్టెంబరు నెలలో మొదలు పెట్టడం జరిగినదనీ కలెక్టర్ తెలిపారు. కనీసం 25 సెంట్లు స్థలంలో 2700 మొక్కలు పెంచడానికి రూ.4.82 లక్షల అంచనాలతో పనులు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. 'అకిరా మియావాకీ' నేపథ్యంను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ప్రస్తావిస్తూ, జపాన్‌కు చెందిన అకిరా మియావాకీ 1970 ప్రాంతంలో ఆదేశంలోని బంజరు బీడు భూముల్లో పచ్చదనం విస్తృత స్థాయిలో పెంపొందించేందుకు ఈ విధానాన్ని తొలిసారిగా

ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామాల్లో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలను నిర్దిష్ట విధానాలలో పెంచితే దట్టమైన అడవులుగా ఎదుగుతాయని అకిరా మియావాకీ ఆనాడు ప్రతి పాదించడం జరిగిందని, విశేషమైన ఫలితాలు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు సంయుక్తంగా ఈ ప్రతిపాదనని తీసుకుని రావడం జరిగిందనీ కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వివిధ మండలాలలో 36 ప్రదేశాలలో 36 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిలో 13 చోట్ల పనులు ప్రారంభించి ఇప్పటి వరకు 6 ప్రదేశాలలో రాజమహేంద్రవరం (రూరల్), గోకవరం, సీతానగరం, తాళ్ళపూడి, కోరుకొండ, నల్లజర్ల,మండలాలలో ఒక్కొక్కటి చొప్పున "అకిరా మియావాకి" పద్ధతిలో మొక్కలు నాటడం జరిగినదన్నారు.

యోగాపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-తాళ్లపూడి : యోగా నిత్యం పాటించే విధంగా, గ్రామాల్లో అవగాహన కల్పించాలని తాళ్లపూడి మండల స్పెషల్ ఆఫీసర్ అమ్మాజీ పేర్కొన్నారు. 21న యోగాంధ్రా ఏర్పాట్లకై మండలం లోని అన్ని సచివాలయాల అధికారులతో మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. మండల స్థాయిలో వేగేశ్వరపురం హైస్కూల్ ప్రాంగణం వేదికగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలోను ముందుగా నిర్ణయించిన ప్రదేశాల్లో 21న కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టాలన్నారు. ఎంఈఓ బాలామణి, ఎంఈఓ-2, నెహ్రూజి, ఈఓపిఆర్డీ వీరన్న, డిపూటి తహసీల్దార్ భారతి పాల్గొన్నారు. నేడు తాళ్లపూడిలో పంచాయతీ ఎదురుగా బస్టాండ్ ఆవరణలో యోగా గురువు నక్కా వెంకటేశ్వరరావు యోగ ప్రదర్శన వుంటుందన్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం : ఎంపీ

విశాలాంధ్ర - కాకినాడ : యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుందని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. గురువారం కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ తమ ఆరోగ్యం కోసం యోగా చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు. ఈ సందర్భంగా కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ అందరూ యోగాను సాధన చేయాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్ర మాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి ఆరోగ్యం ఉండేటట్లు చేయడం జరిగిందన్నారు. ప్రజలు నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోదీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పాడ పిడి ఏ చైత్రవర్షిణి మాట్లాడుతూ ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని..కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మాసోత్సవాల్లో భాగంగా..రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 కార్యక్ర మాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తోందన్నారు. యోగ జరగడానికి సహకరించిన అధికారులకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ ప్రియం వద రూరల్ ఎంపీడీవో, ఆయుష్ శాఖ అధికారులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనలో భాగస్వామ్యం కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి :జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ముందు రోజు శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో స్థానికంగా మీకు దగ్గరలో ఉండే యోగా సాధన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాలి. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రహదారిపై నిర్వహిస్తున్నాం నగరంలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో 14 చోట్ల యోగా సాధన అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక నగరవనంలో జిల్లా స్థాయి కార్యక్రమానికి ఏర్పాట్లు చెయ్యడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 5 వేల 500లకు పైగా ప్రాంతాలలో 8 లక్షల 51 వేల మందికి పైగా ప్రజలు భాగస్వామ్యం చేయడం జరుగుతోంది

చేనేత రంగం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : పిఠాపురం నియోజకవర్గం, ఉప్పాడ గ్రామంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు కార్మికుల జీవనోపాధిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు, హ్యాండ్ లూమ్స్ డెవలప్మెంట్ కమిషనర్‌కు విడివిడిగా లేఖలు రాశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉప్పాడ గ్రామంలో చేనేత రంగాన్ని అభివృద్ధి చేసేందుకు నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాంను మంజూరు చేసి దీని ద్వారా రూ.15 కోట్లు నిధులు విడుదల చేయాలని కోరుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఈ పథకానికి నిధులు మంజూరు అయితే ఉప్పాడ గ్రామంలో సుమారు 671 చేనేత కుటుంబాలకు లబ్ది చేకూరడంతో పాటు, చేనేత కార్మికులు తమ ఉత్పత్తుల మార్కెటింగ్ పరిధి పెంపొందించుకోవడం, కాలానుగుణంగా తమ ఉత్పత్తులను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికరించుకునేందుకు అవకాశం కలుగుతుందని తద్వారా చేనేత కార్మికుల జీవితాల్లో విప్లవాత్మకంగా మార్పులు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన వాటా నిధులు రూ.12 కోట్లను త్వరితగతిన ఆమోదించి, తొలి వాయిదాగా రూ.3.5 కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధులు మంజూరు కోసం త్వరలోనే ఢిల్లీలో కేంద్రమంత్రి, సంబంధిత అధికారులు స్వయంగా కలిసి ఒత్తిడి తెస్తానని ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

పథకాల అమలులో నిర్మాణాత్మక పాత్ర పోషించాలి : ఎమ్మెల్సీ

విశాలాంధ్ర నిడదవోలు: ప్రభుత్వ పథకాల అమలులో ప్రజా ప్రతినిధులు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని శాసన మండలి సభ్యులు వంక రవీంద్ర నాథ్ అన్నారు.నిడదవోలు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రవీంద్రనాథ్ ఎంపీటీసీ లకు, సర్పంచులకు వారి భాధ్యతలను తెలియచేస్తూ అన్ని ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహనతో ఉండాలని సూచించారు. పస్తుతం తల్లికి వందనం లబ్ధిదారురు కావలసిన అనేకమంది కి పథకం వర్తించడం లేదని, ఆ వివరాలు తెలుసుకొని ఆ గ్రామ సచివాలయంలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.ముఖ్యంగా విద్యుత్ బిల్లు విషయంలో అనేక మంది లబ్ది పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మే 8 వ తేదీ నుండి మండలంలోని సుమారు వెయ్యిమంది రైతులకు రావలసిన రూ.12 కోట్ల ధాన్యం బకాయిలు ఇప్పటిదాకా విడుదల కాలేదని,రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.నడిపల్లి కానూరు కాలవలో తూడు తొలగింపు పనులు ఆలస్యంగా ప్రారంభం అయ్యాయని, ఇందుమూలంగా రైతులు నేటిసమస్య పొందే పరిస్థితి ఉందని,కెమికల్స్ వాడి తూడు రెండు వారాలలో మాడిపోయేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.కంసాలి పాలెం గ్రామంలో లైన్ మెయింటెన్స్ సరిగా లేకపోవడంతో తరచూ అంతరాయం కలుగుతోందని గ్రామ సర్పంచ్ చెప్పగా,ఎలక్ట్రికల్ డి ఈ తో ఫోన్ లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిపి తిరుమల్ల భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ కొయ్యా సూర్య రావు, ఎంపీడీఓ జగన్నాధం, వైస్ ఎంపీపీ కానుమోలు ప్రభావతి,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీమతి. గంధం సునీత , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి. ఎన్. శ్రీ లక్ష్మి జూలై 5 శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ దృష్ట్యా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని బార్ అసోసియేషన్ అధ్యక్షుల, కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ జూలై 5న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఉమ్మడి జిల్లాలో ఉన్న అన్ని న్యాయస్థానాలలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అదనపు జిల్లా న్యాయ స్థానాల లో మోటారు వాహనాల యాక్సిడెంట్ కేసులను పరిష్కరించి బాధితులకు పరిహారం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాల న్నారు.

స్వయం సహాయక సంఘాల మహిళలు రెడ్ క్రాస్ సొసైటీ జీవిత సభ్యత్వం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, 332 మంది డ్వాక్రా మహిళలు జీవిత సభ్యత్వం తీసుకోవడం ఎందరికో స్ఫూర్తి కలిగిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్‌లో డిఆర్డీఏ పిడి ఎన్‌వివిఎస్ మూర్తి ఆధ్వర్యంలో రూ.5,44,450ల చెక్కు కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు డా గన్ని మహాలక్ష్మికి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యకలాపాలు విస్తృత పరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పరిధిలో 18 మండలాల సమాఖ్యల ద్వారా గ్రామ సంఘాల మహిళలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 332 స్వయం సహాయక సంఘాల మహిళలు (డ్వాక్రా సంఘాల సభ్యులు) రూ.3,65,200 /- లు జీవిత సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా పలు అభివృద్ధి పనులను, చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. అదే సమయంలో రెడ్ క్రాస్ కార్యకలాపాల్లో తమ వంతుగా రూ.1,79,250 లు ఆర్థిక సహాయం అందచేశారనీ తెలిపారు.

సచివాలయ ఉద్యోగుల బదిలీలపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శుల బదిలీ ప్రక్రియ పూర్తి హేతుబద్ధత కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు సంబంధించి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల పరిధిలో పనిచేస్తున్న వారి బదిలీలను కాకినాడ, ఏలూరు జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా ఒకే చోట పనిచేయుచున్న సచివాలయ ఉద్యోగాలను బదిలీ చేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 16న మార్గదర్శకాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్‌లు, మండల అభివృద్ధి అధికారులు వారి ఆధీనంలో పని చేస్తున్న సిబ్బంది వివరాలు హేతుబద్ధత కలిగి ఉండేలా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా వారి వద్ద పనిచేసే సిబ్బంది వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేసుకోవడం జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలన చేసి నిర్ధారణ చేయాలన్నారు. కార్యదర్శుల బదిలీలు, నియామకాలకు సంబంధించిన సూత్రాలు, విధానాలు ఖచ్చితంగా పాటించేలా చూడాలని స్పష్టం చేశారు. 2025 మే 31 నాటికి గ్రామ / వార్డ్ సచివాలయంలో 5 సంవత్సరాలు నిరంతరం పనిచేసిన సిబ్బందిని తప్పని సరిగా బదిలీ చేస్తారన్నారు. గ్రామ / వార్డు సచివాలయంలో 5 సంవత్సరాలు పనిచేస్తున్న వారే కాకుండా చేసిన ఇతర సిబ్బంది కూడా వ్యక్తిగత అభ్యర్థనపై బదిలీకి అర్హులు అని పేర్కొన్నారు. స్థానికులను స్థానిక మండలంలో నియమించకూడదనే నిబంధన ఉన్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన అధికారులు (పి ఆర్, ఆర్ అండ్ బి రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల హెచ్ఓడిల ద్వారా, అదే విధంగా మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కమిషనర్ లు వద్ద గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారి సర్వీస్ వివరాలను సేకరించి, ఎటువంటి తప్పులు దొర్లకుండా ఆన్లైన్ మాడ్యూల్ లో అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. సిబ్బంది బదిలీ ప్రక్రియ లో హేతుబద్దీకరణ ప్రకారం ఆయా శాఖలకు, కె పురపాలక సంఘాల కి మంజూరు చేయబడిన పోస్టులకు వ్యతిరేకంగా స్పష్టమైన ఖాళీలను చూపాల్సి ఉంటుందని తెలియ చేశారు. జిల్లా పరిధిలోని కార్యాచరణ షెడ్యూల్ సంబంధిత జిల్లా హెచ్ఓడి ద్వారా జూన్ 16 నుండి 18, 2025 వరకు సంబంధిత సిబ్బంది వివరాలు నిర్ధారించడం జరిగిందని తెలిపారు. జూన్ 25 నుండి 29 వరకు బదిలీలు, పోస్టింగ్‌లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జూన్ 30 లేదా అంతకు ముందు ఏదైనా ఫిర్యాదు ఉంటే వాటిని పరిష్కరిం చడానికి అభ్యర్థనను జూన్ 30 లోగా పంపించాలి అని పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఏలూరు జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది బదిలీలు చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ జాయింట్ కలెక్టర్/ జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతా మణి, డివిజనల్ అభివృద్ధి అధికారులు. పి వీణా దేవి, ఏ. శ్రీవా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మహమ్మద్ అలీ, డి టి పద్మావతి లు పాల్గొన్నారు.